## క్లుప్తంగా

### పురస్కారం అందుకున్న బాబురావు



బాబురావును సన్మానిస్తున్న దృశ్యం

నేలకొండపల్లి: మండలంలోని పైనంపల్లికి చెందిన బొడ్డు బాబురావు సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తి జాతీయ స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు. సేవా కార్యక్రమాల్లో ముందు నిలుస్తున్న ఆయనకు హోప్ స్వచ్ఛంద సంస్థ, సింధు ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యాన బాబురావుకు పురస్కారం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గౌతమ బుద్ధ చైర్మన్ కట్టేకోల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడికి సన్మానం

నేలకొండపల్లి: ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పసుమర్తి చందర్‌రావును మండల నాయకులు ఘనంగా సన్మానించారు. ఖమ్మం నగరంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన చందర్‌రావును కలిసి సన్మానించారు. డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి మండల అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, రేగూరి హనుమంతరావు, యర్రా నాగేశ్వరరావు, కొత్తా రమేష్, గెల్లా జగన్‌మోహన్‌రావు, మాటూరి సుబ్రహ్మణ్యం, ఎండూరి బ్రహ్మం, వేణుబాబు, గరిణే వెంకటేశ్వర్లు ఉన్నారు.

### వేతనాలు చెల్లించాలని వినతి

రఘునాథపాలెం: గ్రామ పంచాయతీ సిబ్బందికి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ గ్రామ పంచాయతీ వర్కర్ల యూనియన్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పిట్టల మల్లయ్య ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. రెండు రోజుల్లో వేతనాలు చెల్లించాలని లేకుంటే విధులు బహిష్కరించి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామని మల్లయ్య తెలిపారు.

### కామేపల్లికి చేరుకున్న పాదయాత్ర

కామేపల్లి: ఎస్సీ రిజర్వేషన్ ఏబీసీడీ వర్గీకరణ నిలుపుదల చేయాలని భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు చేపట్టిన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ చేపట్టిన పాదయాత్ర సోమవారం కామేపల్లి మండలం కొత్తలింగాల గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ పూర్తిగా రద్దు చేసే వరకు పోరాటం ఆగదన్నారు. మండల అధ్యక్షుడు రమేష్, నాయకులు ఆంతోటి అచ్చయ్య, దారా సుందర్‌రావు, బెంజిమెన్, అన్వేష్ పాల్గొన్నారు.

### యువకుల మధ్య ఘర్షణ

ఖమ్మంక్రైం: ఖమ్మంలో ఆదివారం అర్ధరాత్రి దాటాక కొందరు యువకులు ఘర్షణ పడగా ఉద్రిక్తత నెలకొంది. కూసుమంచి, తనికెళ్లకు చెందిన ముగ్గురు యువకులు ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూ ఖమ్మం లెనిన్‌నగర్‌లోని అద్దె గదిలో ఉంటున్నారు. వీరు బైక్‌పై వెళ్తుండగా మరో వ్యక్తి వీరికి ఎదురుగా రావడంతో బైక్‌లు ఢీకొన్నాయి. దీంతో ముగ్గురు యువకులు ఆయనపై దాడి చేయగా గాయపడ్డాడు. ఆ వెంటనే సదరు యువకుడు తన స్నేహితులకు సమాచారం ఇవ్వడంతో వారు చేరుకుని ఘర్షణకు దిగడంతో స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు వచ్చి ఇరు వర్గాల వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

### సామూహిక సీమంతాలు



వేడుకల్లో మల్లు నందిని, తదితరులు

ఖమ్మం మామిళ్లగూడెం: నగరంలోని పార్శీబంధంలో సోమవారం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. సగతేవరాజు(గూరుజీ), యస్.జయరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లునందిని హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దొబ్బల సౌజన్య, వనం ప్రదీప్త చక్రవర్తి, ప్రతిభారెడ్డి, ఇలవల నాగిరెడ్డి, హుస్సేన్, బాబురాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నగరంలో సినిమాలు

| | |
|---|---|
| తిరుమల | దేవర: పార్ట్ 1 |
| వినోద | వెనమ్ |
| సాయిరాం | విశ్వం |
| ఆదిత్య | రాధేకృష్ణ |
| శ్రీనివాస | లగ్గం, |
| | వేట్టయన్: ద హంటర్ |

- ఖమ్మం గాంధీచౌక్

# ఎదురుచూపులకు తెర..!

**ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం**

- ఎల్–1 స్థాయిలో పరిశీలించేందుకు కమిటీలు
- ఒక్కో కమిటీకి వెయ్యి దరఖాస్తులు
- కేఎంసీ సిబ్బంది పరిశీలిస్తున్నా.. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల్లో ఆలస్యం



ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తును పరిశీలిస్తున్న అధికారులు, సిబ్బంది

ఖమ్మంమయూరిసెంటర్: ఎల్‌ఆర్‌ఎస్(లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) కోసం దరఖాస్తు చేసుకున్న స్థల యజమానుల ఎదురు చూపులకు తెరపడనుంది. కేఎంసీ పరిధిలో ఈ స్కీంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు దృష్టి సారించారు. ఎల్–1 స్థాయిలో దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసేందుకు కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది తక్కువగా ఉండడంతో రెవెన్యూ విభాగానికి చెందిన బిల్లు కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లతో ఎల్–1 దరఖాస్తులను పరిశీలన చేయించేందుకు నిర్ణయించారు. దీంతో 25 మంది బిల్లు కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లతో బృందాలను నియమించారు.

**పెండింగ్‌లో 24,953 దరఖాస్తులు..**

ఎల్‌ఆర్‌ఎస్ కోసం కేఎంసీలో 39,945 దరఖాస్తులు రాగా వీటిలో 2,330లకు అనుమతులు మంజూరు చేయగా, 5,931 దరఖాస్తులు వివిధ హోదాల్లో పరిశీలనలో ఉన్నాయి. 25,324 దరఖాస్తులు ఎల్–1 స్థాయిలో పరిశీలనలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇంకా 24,953 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. మరి కొన్నింటిని రిజక్ట్ చేయడం, దరఖాస్తుదారులు ఉపసంహరించుకోవడం జరిగిందని తెలుస్తోంది.

**ఆలస్యం అంతా అక్కడే..?**

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలన ఎల్–1, ఎల్–2, ఎల్–3 మూడు స్థాయిల్లో చేయాల్సి ఉండగా ఎల్–1 స్థాయి కీలకం. క్షేత్ర స్థాయిలో స్థలాన్ని పరిశీలించి, జియో ట్యాగింగ్ చేసి, రిపోర్ట్ రాయాల్సి ఉంటుంది. ఈ స్థాయిలో దరఖాస్తులను పరిశీలన చేయాల్సిన బాధ్యత కేఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బందితో పాటు రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల సిబ్బందికి ఉంటుంది. అయితే కేఎంసీ అధికారులు దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకోగా.. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల్లో మాత్రం ఉన్న వారితోనే పని నెట్టుకొస్తున్నారు. దీంతో వారి వద్ద దరఖాస్తుల పరిశీలన ఆలస్యం అవుతున్నట్లు తెలుస్తోంది. మూడు శాఖల సిబ్బంది ఎల్–1 స్థాయిలో అనుమతులు ఇస్తేనే ఎల్–2 స్థాయి దరఖాస్తులు వెళ్తాయి. అయితే సిబ్బంది కొరతతో రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల వద్ద దరఖాస్తుల పరిశీలన ఆలస్యం అవుతున్నట్లు తెలుస్తోంది.

**25 బృందాల ఏర్పాటు..**

ఎల్–1 స్థాయిలో దరఖాస్తుల పరిశీలన మందగించడంతో కేఎంసీలో 25 బృందాలను ఏర్పాటు చేశారు. వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లకు యాప్‌ను వినియోగించడంపై శిక్షణ ఇచ్చి, క్షేత్ర స్థాయిలో స్థలం జియో ట్యాగింగ్ చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఒక్కో బృందానికి 1,000 దరఖాస్తులను కేటాయించగా, వీరి విధులను పర్యవేక్షించేందుకు రెవెన్యూ విభాగంలోని ఆర్‌ఐ స్థాయి అధికారికి సూపర్‌వైజర్ బాధ్యతలు అప్పగించారు. ప్రతీ రోజు ఎన్ని దరఖాస్తులను పరిశీలించారనే వివరాలను ఆర్‌ఐలు సేకరించి ఉన్నతాధికారులకు రిపోర్ట్ ఇవ్వనున్నారు.

## దురలవాట్లకు దూరంగా ఉండాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎస్సై జగదీష్

తిరుమలాయపాలెం: విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలని, భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత స్థితికి చేరాలని ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు. సోమవారం మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు డ్రగ్స్, గంజాయి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. పోలీసు అమర వీరుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసే రక్తదాన శిబిరంలో పాల్గొనాలని కోరారు. అనంతరం పోలీసు అమరవీరుల వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పీఓ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

### సమగ్రతా ప్రతిజ్ఞలో ట్రాన్స్‌కో విజిలెన్స్ సిబ్బంది



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

ఖమ్మంక్రైం: సర్దార్ వల్లబాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా అక్టోబర్ 28 నుంచి నవంబర్ 3 వరకు నిర్వహించే 'దేశ శ్రేయస్సు కోసం సమగ్రత సంస్కృతి' కార్యక్రమంలో భాగంగా సోమవారం ట్రాన్స్‌కో విజిలెన్స్ కార్యాలయంలో ట్రాన్స్‌కో సిబ్బంది సమగ్రతా సిబ్బంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోమ ట్రాన్స్‌కో ఎస్సైలు లవన్‌కుమార్, రాయప్ప, నాగేశ్వరరావు, డీఈలు వెంకటేశ్వర్లు, హీరాలాల్ తదితరులు పాల్గొన్నారు.

### చెట్టుపై నుంచి పడి వ్యక్తికి గాయాలు

నేలకొండపల్లి: చెట్టుకొమ్మలు కొడుతుండుగా ప్రమాదవశాత్తు కింద పడి వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన కొలిపాక ఉపేందర్ గ్రామంలో చెట్టు ఎక్కి కొమ్మలు కొడుతుండగా ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి..

నేలకొండపల్లి: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన ఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. మండలంలోని మంగాపురంతండాకు చెందిన బి.నాగేశ్వరరావు బైక్ పై ఇంటికి వస్తుండుగా నాచేపల్లి సమీపంలో ఆటో ఎదురుగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో నాగేశ్వరరావుకు గాయాలయ్యాయి. ఈ మేరకు బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.

### కలెక్టర్‌కు ఫిర్యాదు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 1వ డివిజన్ కైకొండాయిగూడెంలో కోర్టులో వివాదంలో ఉన్న స్థలం చదును చేస్తున్నారని, అడిగితే దాడులకు దిగుతున్నారంటూ సోమవారం కైకొండాగూడెంకు చెందిన రవీంద్రబాబు అనే వ్యక్తి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. 23 ఎకరాల 32 కుంటుల భూమి హైకోర్టులో కేసు విచారణలో ఉందని గ్రామానికి చెందిన కొంతమంది ఆ భూమిని చదును చేస్తున్నారని అడిగితే దాడులు చేస్తున్నారని తెలిపాడు.

### విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం సహకారనగర్: జాతీయ స్థాయి క్యాట్ ఒలంపియాడ్ పోటీల్లో మమత రోడ్డులోని శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యలు తెలిపారు. సోమవారం విద్యార్థులను అభినందించారు. డీజీఎం చేతన్ మాదూర్, కో ఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ టీఎల్ఎన్ శర్మ, ఏడుకొండలు, నాగప్రవీణ ఉన్నారు.

**టేబుల్ టెన్నిస్‌లో 'సర్వజ్ఞ'..**

ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ చూపారని సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, నీలిమలు తెలిపారు. ఈ మేరకు విద్యార్థులను అభినందించారు. అండర్–14 డబుల్స్‌లో ఆర్.చార్విక్, ఎస్‌కె.ఫజ్జిల్ బంగారం, సింగిల్స్‌లో ఫజ్జిక్ కంచు పతకాలు సాధించారన్నారు.

**అండర్–19 క్రీడల్లో 'హార్వెస్ట్'..**

ఖమ్మం స్పోర్ట్స్: జిల్లా జూనియర్ కళాశాలల క్రీడల్లో భాగంగా అండర్–19 క్రీడా పోటీల్లో నగరానికి చెందిన హార్వెస్ట్ జూనియర్ కళాశాల క్రీడాకారులు వివిధ క్రీడాంశాల్లో సత్తా చాటుకున్నారు. త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని కరస్పాడెంట్ రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్.పార్వతీరెడ్డిలు తెలిపారు.

**క్రికెట్ టోర్నీలో 'కేఎండీసీ'..**

ఇటీవల జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీలో ఖమ్మంలోని కవిత మెమోరియాల్ డిగ్రీ కళాశాల జట్టు రెండో స్థానంలో నిలవగా, జట్టు నుంచి ఐదుగురు క్రీడాకారులు కాకతీయ యూనివర్సిటీ పరిధిలో జరిగే టోర్నీకి ఎంపికయ్యారు. ఈ మేరకు క్రీడాకారులను కరస్పాడెంట్ కోటా అప్పిరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ.రమణరావు, పీడీ జె.ఉపేందర్, అధ్యాపకులు అభినందించారు.

### విజయ డెయిరీ పార్లర్ ప్రారంభం



పార్లర్‌ను ప్రారంభించిన డీడీ, తదితరులు

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం గాంధీచౌక్‌లోని యూనియన్ బ్యాంకు వద్ద విజయ డెయిరీ, ఇందిరా మహిళా శక్తి సంయుక్త ఆధ్వర్యాన డెయిరీ పార్లర్‌ను సోమవారం ప్రారంభించారు. విజయ డెయిరీ డీడీ పి.మోహన్‌మురళి, డీఆర్‌డీఓ డీపీఎం నూరుద్దీన్, మేకల ఉమ తదితరులు పాల్గొన్నారు.

### ఖమ్మం హిజ్రాలపై ఫిర్యాదు

ఖమ్మంరూరల్: ఖమ్మం నగరానికి చెందిన హిజ్రాలు తమపై దాడులకు పాల్పడుతూ డబ్బు డిమాండ్ చేస్తున్నారని ఖమ్మం రూరల్ ప్రాంతానికి హిజ్రాలు కె.తనుశ్రీ, జి.శ్రీవల్లి, బి.తులసి, పి.సిరి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూరల్ ప్రాంతానికి వచ్చి భిక్షాటన చేస్తూ ఘర్షణ పడుతున్న వారిని కట్టడి చేయడంతో పాటు తమకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ విషయమై సీఐ ముష్కరాజు మాట్లాడుతూ హిజ్రాల ఫిర్యాదుపై విచారణ చేస్తున్నామని తెలిపారు.

### అధికారులు బిజీబిజీ..!

ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రతీ సోమవారం కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నారు. అయితే, బాధితులు కలెక్టర్‌కు సమస్యలు విన్నవిస్తున్న సమయాన దృష్టి సారించిన అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. కొందరు అధికారులు ఫోన్‌లో మెసేజ్‌లు చూస్తూ గడుపుతుండగా, మరికొందరు మాట్లాడుకుంటూ కనిపించారు. – స్టాఫ్ ఫొటోగ్రాఫర్



మాట్లాడుకుంటున్న అధికారులు



ఫోన్ చూస్తూ..

## రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలి

- రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



శంకుస్థాపన చేసిన మంత్రి నాగేశ్వరరావు

ఖమ్మంవన్‌టౌన్: సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని, తద్వారా చాన్నాళ్ల పాటు రహదారులు దెబ్బతినవని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం 19వ డివిజన్‌లో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.1.55 కోట్లతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ఆయన ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీఓ గణేష్, కార్పొరేటర్లు చామకూరి వెంకటనారాయణ, కమర్తపు మురళి, ఈఈ కృష్ణలాల్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రముఖ విద్యావేత్త, న్యాయ నిపుణులు ఎండీ.అసద్ కుమార్తె వివాహం జరగగా సోమవారం బీకే బజార్‌లోని అసద్ నివాసానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి వెంట డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, షౌకత్ అలీ, కమర్తపు మురళి, మోహినుద్దీన్, ఖదీర్, ఖాదర్‌బాబా, శేషగిరి, మతిన్, జవ్వాద్, రషీద్ పాల్గొన్నారు.

## విధిగా పనులకు హాజరుకావాలి



కార్మికులతో మాట్లాడుతున్న కమిషనర్

ఖమ్మంమయూరిసెంటర్: కార్మికులు విధిగా పనులకు హాజరు కావాలని, ప్రతి ఒక్కరూ యూనిఫామ్ ధరించి రావాలని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పరిశీలనలో భాగంగా సోమవారం నగరంలోని 19వ డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో చేసిన పనులను తనిఖీ చేసి, కార్మికుల హాజరును పరిశీలించారు. డివిజన్‌లో ఎంత మంది కార్మికులను వినియోగిస్తున్నారన్న వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.

**కేఎంసీ గ్రీవెన్స్‌కు 22 వినతులు**

కేఎంసీలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు 22 మంది తమ సమస్యలపై వినతులను అందజేయగా కమిషనర్ అభిషేక్ అగస్త్య వినతులను స్వీకరించి, వారి సమస్యలను విని, వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వరద బాధితులకు సంబంధించి ఇంకా సాయం అందని వారి వివరాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వో జి.శ్రీనివాస్, ఏసీపీ వసుంధర, డీఈఈ మాధవి, ఏవో శివలింగం, టీఎంసీ సుజాత, ఏఎస్‌వో లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలి



పొలంబాటలో అధికారులు, రైతులు

కూసుమంచి: రైతులు తమ మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని, తద్వారా విద్యుత్‌ను పొదుపు చేయటంతో పాటు మోటార్లను లో ఓల్టేజీ నుండి కాపాడుకోవచ్చని కూసుమంచి ఏడీఈ కోక్యా నాయక్ సూచించారు. మండలంలోని గురువాయిగూడెంలో సోమవారం విద్యుత్ అధికారులు పొలంబాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏఈ అశోక్, సిబ్బంది రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. విద్యుత్ సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు అధికారులు రైతుల వద్దకే వస్తున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## హామీలను అమలు చేయాలి



మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

ఖమ్మంమయూరిసెంటర్: ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మంలోని సుందరయ్య భవన్‌లో జరిగిన పార్టీ టూ టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని, మతాలు మధ్య చిచ్చు పెట్టి దేశంలో మత ఉన్మాదం పెరిగేందుకు బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరుగ్యారంటీలు అమలు కావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని, క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, టూటౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



ఖమ్మంవన్‌టౌన్: కేక్ కట్ చేస్తున్న దయాకర్‌రెడ్డి, రాయల, పువ్వాళ్ల తదితరులు

ఖమ్మంవన్‌టౌన్: రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కేక్ కట్ చేశారు. కార్పొరేటర్ దొడ్డా నగేష్, నాయకులు మద్దినేని బేబి స్వర్ణకుమారి, భీమనాథుల అశోక్ రెడ్డి, బాణోతు విజయబాయి, మద్ది శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మా రోశయ్య, హరినాథబాబు, కల్లెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లారెడ్డి, కొప్పుల అశోక్, కొంగర జ్యోతిర్మయి, కీసర పద్మజా రెడ్డి, కర్లపూడి భద్రకాళి, పంతులు నాయక్, లింగాల రవికుమార్, గురుప్రసాద్, మియాభాయ్, కిలారు మనోహర్, ఉమ్మినేని కృష్ణ, కానుగుల రాధాకృష్ణ, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో దుంపల రవికుమార్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని రామన్నపేటలో బండి మనోజ్ ఆధ్వర్యంలో బొమ్మస్వామి గుడివద్ద, దానవాయిగూడెంలో చల్లా కృష్ణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఖమ్మం కైకొండాయిగూడెంలో నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు, రక్తదాన శిబిరాలను చేపట్టారు. ఖమ్మంలోని జీవన సంధ్యా వృద్ధాశ్రమం, అన్నం ఫౌండేషన్‌లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. చింతనిప్పు కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కూసుమంచి: కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో అభిమానులు రక్తదానం చేశారు. అనంతరం కార్యకర్తలకు అన్నదానం చేశారు. కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డులో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని తుంబూరు దయాకర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేశారు. యడ్లపల్లి సంతోష్, భైరు హరినాథ్‌బాబు, మద్ది. మల్లారెడ్డి, భూక్యా. సురేష్‌నాయక్, ఏ. అశోక్, మద్దినేని స్వర్ణకుమార, బోడా. వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని వెంకటగిరి క్రాస్‌రోడ్‌లో ఖమ్మం గ్రానైట్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు నూనావత్ కిషన్, కార్యదర్శి ఎస్‌కె.జానీ, ఉపేందర్, అదాలత్. నరేందర్, బూర్ల కృష్ణ, ఎస్‌కె.రహీం, పవీన్, సైదులు, భద్రం, శ్రీను, గిరి ఉన్నారు. అదే విధంగా మండలంలోని రాజీవ్‌గృహకల్పలో మదర్‌థెరిస్సా మిషనరీ చారిటీలో వృద్ధులకు అన్నదానం చేశారు.

నేలకొండపల్లి/తిరుమలాయపాలెం: నేలకొండపల్లి మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు కేక్ కట్ చేశారు. శాఖమూరి రమేష్, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్ ఉన్నారు. పైనంపల్లిలో కనకదుర్గ యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. అదేవిధంగా తిరుమలాయపాలెం సీహెచ్‌సీలో కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్, కిరణ్, అంబేడ్కర్ ఉన్నారు.

**హౌసింగ్ ఉద్యోగుల శుభాకాంక్షలు..**

ఖమ్మంగాంధీచౌక్: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి హౌసింగ్ ఉద్యోగుల సంఘం ఒక ప్రకటనలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది. హౌసింగ్ కార్పొరేషన్ అసిస్టెంట్ ఇంజనీర్స్, వర్క్ ఇనస్పెక్టర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రసిడెంట్ బొగ్గుల రామిరెడ్డి, సహాయ కార్యదర్శి వెంకయ్య, చామర్తి వెంకటేశ్వరరావు ఉన్నారు.



కూసుమంచి: రక్తదాన శిబిరం..

ఖమ్మం మామిళ్లగూడెం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్‌పిడమర్తి రవి, మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఓక్కలగడ్డ చంద్రశేఖర్, ఎండి.సమద్ మంత్రి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కామేపల్లి: మండల కేంద్రంలోని వెంకటరెడ్డి భవన్‌లో రాష్ట్ర తెలంగాణ వ్యవసాయ, రైతుల సంక్షేమ కమీషన్ సభ్యుడు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. పండితాపురంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్ ఆధ్వర్యంలో పీహెచ్‌సీలో పండ్లు పంపిణీ చేశారు. అనంతరం తాళ్లగూడెంలోని అనాథాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, ఆరెం రవి తదితరులు పాల్గొన్నారు.